


## తల్లిదండ్రుల హక్కులు

# వ్యాఖ్యాత మరియు అనువాద సేవలు

తమ పిల్లల చదువుకు సంబంధించి వారికి అర్థమయ్యే భాషలో సమాచారాన్ని పొందడం అన్ని తల్లిదండ్రుల హక్కు. మీ బిడ్డ స్కూలులో చేరినప్పుడు, స్కూలుతో సంప్రదింపులు జరిపేటప్పుడు ఏ భాషను ఉపయోగించాలని మీరు కోరుకుంటున్నారనే విషయాన్ని స్కూలు మిమ్మల్ని అడుగుతుంది. మీ భాషా అవసరాలను మీ స్కూలు గుర్తించడానికి ఇది సహాయపడుతుంది, తద్వారా వారు మీకు వ్యాఖ్యాత లేదా అనువాద డాక్యుమెంట్‌లను మీకు ఉచితంగా అందించగలుగుతారు.

## మీ స్కూలు మరియు స్కూలు డిస్ట్రిక్ట్ నుంచి మీరు ఏమి ఆశించవచ్చు

**మీ బిడ్డ విద్యలో మీరు ఒక ముఖ్యమైన భాగం!**
మీ బిడ్డ యొక్క చదువు గురించి- మీ భాషలో- స్కూలు మీతో సంభాషిస్తుంది. దీనిలో తరచుగా మీటింగ్‌లు మరియు సంభాషణలకు సంబంధించి అనువాద పత్రాలు మరియు భాషా వ్యాఖ్యాత కూడా చేర్చబడతాయి.

మీరు కొంత మేరకు ఇంగ్లిష్ మాట్లాడినప్పటికీ మరియు మీ బిడ్డ ఇంగ్లిష్‌లో మాట్లాడటం మరియు చదవడం చేసినప్పటికీ కూడా ఈ సేవలను పొందే హక్కు మీకు ఉంటుంది.

మీ బిడ్డకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం మరియు అవకాశాల గురించి స్కూలు **మీ భాషలో** కమ్యూనికేట్ చేస్తుంది. దీనిలో ఈ సమాచారం చేర్చబడుతుంది:

- స్కూలులో రిజిస్ట్రేషన్ మరియు ఎన్‌రోల్‌మెంట్
- గ్రేడ్‌లు, అకడమిక్ ప్రమాణాలు మరియు గ్రాడ్యుయేషన్
- స్కూలు విధులు మరియు విద్యార్థి క్రమశిక్షణ
- హాజరు, గైర్హాజరులు మరియు మానివేయడం
- యాక్టివిటీలు మరియు కార్యక్రమాలకు తల్లిదండ్రుల అనుమతి
- ఆరోగ్యం, భద్రత మరియు అత్యవసరాలు
- స్కూలు మూసివేయడం(సెలవులు)
- కార్యక్రమాలు మరియు సేవలను పొందే అవకాశాలు- అత్యంత సామర్థ్యం, అడ్వాన్స్ ప్లేస్‌మెంట్, మరియు ఇంగ్లిష్ భాషా అభ్యసన కార్యక్రమాలతో సహా
- వైకల్యాలు ఉన్న విద్యార్థుల కొరకు ప్రత్యేక విధ్య మరియు సేవలు

**అధ్యాపకులు మరియు స్కూలు ఉద్యోగులతో సమావేశాలు మరియు సంభాషణలు**
టీచర్లు లేదా స్కూలు ఉద్యోగులతో మీరు మాట్లాడేటప్పుడు, ఒకవేళ మీకు అవసరమైనట్లయితే స్కూలు దుబాషీ సేవల్ని అందించాలి. దీనిలో పేరెంట్- టీచర్ సమావేశాలు, ప్రత్యేక విద్య గురించి సమావేశాలు లేదా మీ బిడ్డ చదువుకు సంబంధించిన ఏదైనా సంభాషణలు ఉంటాయి.
ఇంగ్లిష్ మరియు మీ భాషలో నైపుణ్యం ఉన్న దుబాషీలను మాత్రమే స్కూలు ఉపయోగించాలి. మీటింగ్ సమయంలో ఉపయోగించే ఏదైనా పదాలులేదా భావనలను దుబాషీలు అర్థం చేసుకునేలా స్కూలు చూడాలి. స్కూలు విద్యార్థులు లేదా పిల్లలను దుబాషీలుగా ఉపయోగించరాదు.

వ్యాఖ్యానకర్తలు తటస్థంగా ఉంటారు మరియు సంభాషణ సమయంల□ చెప్పబడ్డ ప్రతిదానిని తెలియజేస్తారు. ఎవరైనా చెప్పిన దానికి వారు చేర్పులు మరియు మినహాయింపులు చేయరు. దుబాషీలు తమ యొక్క పాత్రను మరియు సమాచారాన్నిగోప్యంగా ఉంచాల్సిన అవసరం గురించి తెలుసుకునేలా స్కూలు జాగ్రత్త వహించాలి. వ్యాఖ్యానకర్త వ్యక్తిగతంగా లేదా ఫోన్ ద్వారా అందుబాటులో ఉండవచ్చు మరియు డిస్ట్రిక్ట్ ఉద్యోగి లేదా బయట కాంట్రాక్టర్ కావొచ్చు.

స్కూలు వద్ద జరిగే ఏదైనా మీటింగ్ లేదా సంభాషణలకు లేదా మీ బిడ్డ యొక్క చదువుకు సంబంధించిన స్కూలు దుబాషీని సేవల్ని అందించాలి. మీకు అవసరం అయితే, మీరు కూడా స్కూలును అడగవచ్చు.

**వ్రాతపూర్వక సమాచారం**
ముఖ్యమైన రాతపూర్వక సమాచారాన్ని మీ స్కూలు డిస్ట్రిక్ట్‌లో మాట్లాడే అత్యంత సాధారణ భాషల్లోనికి స్కూలు అనువదించాలి. మీరు మీ భాషలో లేని సమాచారాన్ని అందుకున్నట్లయితే, వ్రాతపూర్వకంగా మీ భాషలో అనువదించడం లేదా మీకు మౌఖికంగా వివరించాలని మీరు కోరుకుంటున్నట్లయితే దయచేసి ఆ విషయాన్ని స్కూలుకు తెలియజేయండి.

## ఆందోళనలు మరియు ఫిర్యాదులను పరిష్కరించడం

**ఇవి మీ హక్కులు!**
రాష్ట్ర మరియు కేంద్ర పౌర హక్కుల చట్టాల కింద, మీ భాషలో సమాచారాన్ని పొందే హక్కు మీకు ఉంటుంది. మీ స్కూలు వ్యాఖ్యానకర్త లేదా అనువాద సేవలకు సంబంధించి మీకు ఆందోళనలు ఉన్నట్లయితే- లేదా మీకు అవసరమైన వ్యాఖ్యానకర్త లేదా అనువాదాన్ని అందించనట్లయితే- మీకు అనేక ఆప్షన్‌ల□ ఉంటాయి.

1. **మీకు సౌకర్యవంతంగా ఉండే మీ ప్రిన్సిపాల్ లేదా స్కూలు ఉద్యోగితో మాట్లాడండి.** మీ ఆందోళనలు పరిష్కరించడానికి మీ స్కూలు ప్రిన్సిపాల్‌తో చర్చించడం అనేది అత్యుత్తమ మొదటి దశ కావొచ్చు. ఏమి జరిగిందో వివరించండి, మరియు సమస్యను పరిష్కరించడం కొరకు సహాయపడటం కొరక□ తాము ఏమి చేయగలమనే విషయాన్ని ప్రిన్సిపాల్ తెలుసుకునేందుకు అవకాశం ఇవ్వండి.

2. **మీ స్కూలు డిస్ట్రిక్‌తో మాట్లాడండి.** మీ ఆందోళనలను పంచుకోవడం కొరకు మీ స్కూలు డిస్ట్రిక్‌ని కూడా మీరు సంప్రదించచవచ్చు. డిస్ట్రిక్ట్ ఆఫీసులో ఉండే పౌర హక్కుల సమన్వయకర్త లేదా సూపరింటెండెంట్‌కి కూడా మీరు కాల్ చేయవచ్చు.

3. **మీ ఆందోళనలను పరిష్కరించడంలో సహాయం కొరకు అడగండి**. మీ హక్కుల గురించి మరింత సమాచారం కొరకు లేదా మీ ఆందోళనలను పరిష్కరించడం కొరకు ఈ ఏజెన్సీలను మీరు సంప్రదించచవచ్చు.

   ఈక్విటీ అండ్ సివిల్ రైట్స్ ఆఫీసు
   ఆఫీస్ ఆఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్
   360-725-6162 | www.k12.wa.us/equity

   ఆఫీస్ ఆఫ్ ద ఎడ్యుకేషన్ అంబుడ్స్
   206-729-3251 | oeo.wa.gov

4. **మీరు ఫిర్యాదును నమోదు చేయవచ్చు.** ఒక ఫిర్యాదును నమోదు చేయడం, వ్రాతపూర్వకంగా- ఏదైనా భాషలో ఏమి జరిగిందో వివరించండి- మరియు దీనిని మెయిల్, ఇమెయిల్ పంపడం లేదా స్వయంగా డిస్ట్రిక్‌కు అందించండి. మీ రికార్డుల ఒక ప్రతి మీ వద్ద ఉంచుకోండి.

   30 పనిదినాల్లోగా, డిస్ట్రిక్ట్ మీ ఫిర్యాదును పరిశోధించి, మీకు వ్రాతపూర్వకంగా ప్రతిస్పందిస్తుంది. మీ ఫిర్యాదు ఆప్షన్‌లు గురించి మరింత సమాచారాన్ని మీరు ఇక్కడ పొందవచ్చు.
   www.k12.wa.us/Equity/Complaints.aspx.

ఆందోళనలను పంచుకోవడం లేదా ఫిర్యాదును నమోదు చేయడం మీపైనా లేదా మీ బిడ్డపైనా స్కూలు ప్రతీకారం తీర్చుకోదనే విషయాన్ని దయచేసి తెలుసుకోండి.